జర్నలిస్ట్
RNI NO :Title-Code :-TELTEL02102
# వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
KKR NEWS
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

ప్రచురణ : హైదరాబాద్, మంగళవారం 26-12-2023 సంపుటి :01 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ సంచిక : 02 పేజీలు : 4 వెల : 5-00

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

ప్రధాని మోడీతో సమావేశం అయ్యే ఛాన్స్

రేంవత్‌ను కలిసిన మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్,డిసెంబర్25 **జర్నలిస్ట్ వార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లను న్నారు. ఈ మేరకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అదేరోజు సాయంత్రం 4 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం ఏఐసీసీ అగ్రనేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో టీపీసీసీ చర్చలు, పార్లమెంట్ ఎన్నికలపై చర్చించనున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెట్టి సోమవారం సిఎం రేవంత్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఆయన వెంట ఎన్నారైలు కూడా ఉన్నారు. మర్యాదపూర్వక భేటీ అని తెలుస్తోంది.

## లోక్‌సభ ఎన్నికలపై బిఆర్ఎస్ దృష్టి

- నియోజకవర్గాల వారీగా కెటిఆర్ సమీక్ష
-చేవెళ్ల నేతలతో తెలంగాణభవన్‌లో భేటీ
-అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కార్యచరణకు సిద్ధం
-విస్తృతంగా పర్యటిస్తూ ముందుకు సాగాలన్న కెటిఆర్

హైదరాబాద్,డిసెంబర్25**జర్నలిస్ట్ వార్త**


లోక్‌సభ ఎన్నికలకు సమా యత్తం కావాలని, అసె ంబ్లీల వారీగా భేటీలు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ నేతలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశించారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ నేతలతో సోమవారం కేటీఆర్ సమావేశమ య్యారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలని కేటీఆర్ సూచిం చారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమితో కుంగిపోవద్ద ని, పరాజయం చెందిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లని, వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని ప్రయత్నిస్తోంది. స్వేదపత్రం విడుదలతో పాటు



ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, కవిత, హరీష్ రావులు అప్పుడే కాంగ్రెస్ వాగ్దానాలపై నిలదీస్తున్నారు. ఇదే అస్త్రంగా రేపటి ఎన్నికల్లో నిలదీయాలని చూస్తున్నారు.

## శంషాబాద్‌లో దట్టమైనపొగమంచు

- విజిబిలిటీ లేకపోవడంతో విమానాల మళ్లింపు
-విజయవాడ, బెంగూళూరులకు పలు విమానాలు




వివరాలు 2లో

## సింగరేణి ఉద్యోగులకు న్యాయం చేస్తాం

ఇంటి సమస్యలు తక్షణం తీరుస్తాం

ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీదర్ బాబు హామీ



వివరాలు 2లో

## యేసుక్రీస్తు మార్గం మానవాళికి ముక్తిమార్గం

ఎమ్మెల్యే తలసాని



వివరాలు 2లో

# చాపకిందనీరులా కరోనా వ్యాప్తి

## కొత్తగా 628 కరోనా కేసులు నమోదు
## ఆదివారం కరోనాతో ఒకరు మృతి
## కేరళలో పెరుగుతున్న కేసుల సంఖ్య

న్యూఢిల్లీ,డిసెంబర్25 **జర్నలిస్ట్ వార్త**

:దేశంలో కరోనా చాప కింద నీరులా విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా కరోనా యాక్టివ్ కేసులు 4 వేల మార్కును దాటాయి. గడిచిన 24 గంటల్లో కొత్తగా 628 కరోనా కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల మేరకు, ఆదివారం ఉదయం 8 గంటల నుంచి సోమవారం ఉదయం 8 గంటల వరకూ 312 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 3,742 నుంచి 4,054కు పెరిగింది. తాజా కేసుల్లో ఒక్క కేరళలోనే 128 కేసులు వెలుగుచూశాయి. ఆదివారం కరోనాతో ఒకరు మృతి చెందారు. దీంతో కొవిడ్ తో మృతి చెందిన వారి సంఖ్య 5,33,334కు చేరింది.

దీంతో మొత్తం కేసుల సంఖ్య 3,128కు చేరినట్లు అధికారులు తెలిపారు. అటు కర్ణాటకలో 73, మహారాష్ట్రలో 50, రాజస్థాన్ లో 11, తమిళనాడులో 9, తెలంగాణలో 8 కేసులు నమోదైనట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గత 24 గంటల్లో కరోనా నుంచి 315 మంది కోలుకున్నారు. దీంతో ఇప్పటివరకు కోలుకున్న వారి సంఖ్య 4,44,71,860 చేరుకుంది. దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతం మాత్రమేనని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. జాతీయ రికవరీ రేటు 98.81 శాతంగా ఉండగా.. మరణాల రేటు 1.18 శాతంగా ఉందని తెలిపింది. ఇప్పటివరకూ 220.67 కోట్ల కరోనా వ్యాక్సిన డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది. మరోవైపు, థానేలో తాజాగా 5 కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కేసులు నమోదయ్యాయి. నవంబర్ 30 నుంచి 20 నమూనాలు పరీక్షించగా 5 జేఎన్ 1 కేసులు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం థానేలో యాక్టివ్ కేసుల సంఖ్య 28కి పెరిగింది. వారిలో ఇద్దరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా మిగిలిన వారు ఇళ్లల్లో కోలుకుంటున్నట్లు అధికారులు తెలిపారు..



## దేశవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చర్చిల్లో అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు

శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని, రాష్ట్రపతి



న్యూఢిల్లీ,డిసెంబర్25**జర్నలిస్ట్ వార్త**

దేశ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. చర్చిలన్నీ పండగ కళను సంతరించుకు న్నాయి. భక్తులంతా అర్ధరాత్రి నుంచే వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీతో సమా కేరళలో పండగను ఘనంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కర్ణాటకలోని బెంగళూరులో అన్ని చర్చిల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. పుదుచ్చేరిలో పెద్ద ఎత్తున భక్తులు చర్చిలకు తరలివచ్చారు. హిమాచల్ ప్రదేశ్ ధర్మశాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానికులతో పాటు.. విదేశీయులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలసి ఉండేలా ఏసు ప్రభువు దీవించాలని అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రపంచ శాంతి కోసం ఏసు జన్మించాడని, అదే విశ్వాసంతో క్రైస్తవ సోదరులు వేడుకలు జరుపుకుంటున్నారని అన్నారు. ప్రముఖ చర్చిల్లో అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు

దేశవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి చర్చిల్లో ప్రార్థనలు కొనసాగుతున్నాయి. విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నాయి. ఇక ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిఒక్కరూ శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. జీసస్ క్రీస్తు బోధనలను గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు

ఈ పండుగ సీజన్ అందరికీ ఆనందం, శాంతి, సౌభాగ్యాల ను అందించాలని కోరుకుంటున్నాను. క్రిస్మస్‌కు ప్రతీకలైన సామరస్యం, కరుణ స్ఫూర్తిని వేడుకగా సెలబ్రేట్ చేసుకుందాం. ప్రతి ఒక్కరూ ఆనందం, ఆరోగ్యాలతో నివసించే ప్రపంచం కోసం అందరం కృషి చేద్దాం. జీసస్ క్రీస్తు బోధనలు గుర్తుచేసుకుందాం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాగా ఢిల్లీలోని ప్రఖ్యాత 'సాక్రెడ్ హార్ట్ కేథడ్రల్ చర్చ్'లో ఆదివారం రాత్రి ప్రార్థనలు జరిగాయి. బెంగళూరులోని సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ కేథడ్రల్‌లో కూడా ఘనంగా ప్రార్థనలు జరిగాయి. క్రిస్‌మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము దేశ పౌరులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ట్విట్ చేశారు. భారతదేశం, విదేశాలలో ఉన్న పౌరులకు, ముఖ్యంగా క్రైస్తవ సోదరులు, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. ఈ సంతోషకరమైన సందర్భంగా న్యాయం, స్వేచ్ఛ విలువలపై ఆధారపడిన సమాజాన్ని నిర్మించాలని సంకల్పిద్దాం. యేసుక్రీస్తు బోధలను మన జీవితంలో అనుసరిద్దాం అంటూ ట్విట్ చేశారు.

# రుణమాఫీ కోసం కరువు కోరుకుంటున్నారు

– కర్నాటక మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు
–మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి

బెంగళూరు,డిసెంబర్25 :తమ రుణాల్ని ప్రభుత్వాలు మాఫీ చేస్తారన్న ఉద్దేశంతో.. ప్రతి ఏటా వాళ్లు కరువుని కోరుకుంటున్నారని కర్ణాటక మంత్రి శివానంద పాటిల్ తాజాగా రైతులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో శివానంద పాటిల్ మాట్లాడుతూ.. 'రైతులకు నీరుతో పాటు విద్యుత్తు ఉచితంగా లభిస్తోంది. గతంలో చాలామంది ముఖ్యమంత్రులు రాష్ట్రంలో వ్యవసాయరంగ విస్తరణకు సహకారం అందించారు. విత్తనాలు, ఎరువులు ఉచితంగా అందించారు. అయితే.. రైతుల మనసులో మాత్రం 'ప్రతి ఏటా కరవు రావాలనే' కోరిక ఉంటుంది. ఎందుకంటే.. కరువు వచ్చినప్పుడల్లా ప్రభుత్వం వారి రుణాలను మాఫీ చేస్తుందని వాళ్లు భావిస్తున్నారు. కానీ.. రైతులు ఇలా కోరుకోవడం ఏమాత్రం సరికాదు' అని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. ఆ మంత్రిపై, కర్ణాటక కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. రైతులను అవహేళన చేసేలా శివానంద మాట్లాడారని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కేబినెట్ అంతా మూర్ఖులతో నిండిపోయిందని దుయ్యబట్టింది. 'ఇది రైతు వ్యతిరేకత ప్రభుత్వం' అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పారపట్టింది. సిద్ధరామయ్య కూడా సీఎం పదవికి రాజీనామా చేయాలని కోరింది. గతంలో నష్టపరిహార డబ్బుల కోసం రైతులు ఆత్మహత్య చేసుకుంటారని చెప్పిన శివానంద.. ఇప్పుడు కరువు కోసం రైతులు ఎదురుచూస్తారంటూ వారిని అవమానపరిచేలా అనుచిత వ్యాఖ్యలు చేసిందని బీజేపీ మండిపడింది. రైతులు ఏనాడూ కరువు కోసం ఎదురుచూడలేదని కౌంటర్
ఎటాక్ చేసింది. కాగా.. శివానంద పాటిల్ ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ రైతు ఆత్మహత్యల్ని ఉద్దేశించి ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబాలకు అందించే నష్టపరిహారాన్ని ప్రభుత్వం పెంచిన తర్వాత.. కర్ణాటకలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా పెరిగాయని అన్నారు.
ప్రభుత్వం నుంచి పరిహారం కోరడంలో తప్పు లేదు కానీ.. కొన్ని సందర్భాల్లో ఆర్థిక సహాయం కోసం సహజ మరణాలను కూడా ఆత్మహత్యలుగా చూపిస్తున్నారని గతంలో చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో.. ఆ తర్వాత మంత్రి వివరణ ఇచ్చుకున్నారు. రైతుల మనోభావాలను దెబ్బతీయాలని తాను భావించడం లేదని, రైతుల ఆత్మహత్యల సంఖ్యను నివేదించే ముందు డేటా కోసం వేచి ఉండాలని తాను మీడియాకు సలహా ఇస్తున్నానని చెప్పారు.

## యేసుక్రీస్తు బోధనలు దేశాభివృద్ధికి మార్గనిర్దేశం

– : ప్రధాని మోదీ

ఢిల్లీ: యేసుక్రీస్తు జీవిత సందేశాన్ని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందడానికి యేసుక్రీస్తు పనిచేశారని చెప్పారు.సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన పనిచేశారని కొనియాడారు. ఈ ఆలోచనలు దేశ అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. తన నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ మాట్లాడారు."యేసుక్రీస్తు జన్మదినాన్ని మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ఆయన అందించిన జీవిత సందేశం, విలువలను గుర్తుంచుకోవడానికి ఇది ఒక సందర్భం. దయ, సేవ ఆదర్శాలతో ఆయన జీవించారు. ప్రతి ఒక్కరికి న్యాయం అందే సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన కృషి చేశారు.

## మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

– విద్యుత్ దీపాలతో అలంకరణ

– అనాథ బాలలతో వేడుక్లో పవన్ సతీమణి

మెదక్,డిసెబబర్25 క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రసిద్ధ మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం తెల్లవారుజాము 4 గంటలకు
మొదటి ఆరాధనతో బిషప్ కే. పద్మారావు వేడుకలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. పద్మారావు దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకొంటున్న వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చర్చికు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్చి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాగా మెదక్ చర్చి విద్యుత్ కాంతులతో జిగేల్‌మనేలా ఏర్పాట్లు చేశారు. భద్రాద్రి కొత్తగూడెంలో క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లోని సెంట్ ఆండ్రూస్ చర్చిలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా, వైరా రోడ్ ఆర్‌సీఎం చర్చి, సీఎస్ఐ చర్చిలో ప్రార్థనల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఇదిలావుంటే నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సతీమణి అనా కొణిదెల క్రిస్మస్ వేడుకలను అనాథ శరణాలయంలో నిర్వహించారు. హైదరాబాద్ బాలాజీ స్వర్ణపురి కాలనీలో ఉన్న జీవోదయ హోమ్ ఫర్ ద చిల్డ్రన్స్ ఆశ్రమంలోని చిన్నారులతో ముచ్చటించి.. వారికి విద్యాబుద్ధుల గురించి తెలియజేశారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి.. అందరికీ పంచిపెట్టి.. నిత్యావసర సరుకులను అందజేశారు.

## యేసుక్రీస్తు మార్గం మానవాళికి ముక్తిమార్గం

: ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్ : సాటి వారిపట్ల ప్రేమతో వ్యవహరించాలి.. సన్మార్గంలో పయనించాలి అనే యేసుక్రీస్తు సూక్తులను ప్రతి ఒక్కరు అనుసరించాల్సిన అవసరం ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్అన్నారు.క్రిస్మస్ సందర్భంగా సోమవారం సికింద్రాబాద్‌లోని వెస్లీ చర్చి(లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం బిషప్ పద్మారావు ఎమ్మెల్యేకు ఆశీర్వచనం చేశారు. చర్చి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు పుట్టిన రోజును గొప్ప వేడుకగా జరుపుకొనే పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు రెండు వేల సంవత్సరాల క్రితం జన్మించారని, నాటి నుంచి నేటి వరకు క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటూ వస్తున్నారని తెలిపారు.
అలాగే సనత్‌నగర్‌లోని మెథడిస్ట్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాదర్లు జేమ్స్, చర్చి కమిటీ సభ్యులు చందన్, సుధీర్, దివాకర్, దేవ సహాయం, కమలాకర్, ఫ్రాన్సిస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆకుల హరికృష్ణ, అత్తిలి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క



ములుగు : మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ దనసరి అనసూయ సీతక్క( సోమవారం దర్శించుకున్నారు.ముందుగా పసరలోని గుండ్ల వాగు బ్రిడ్జిని, దయ్యాలవాగు సమీపంలో ఉన్న రోడ్డును చింతల్ క్రాస్ వద్ద రోడ్డు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. అదే విధంగా చిలుకల గుట్ట, వీఐపీ పార్కింగ్ బస్ స్టాండ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఏర్పాట్లు చెయ్యాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి జాతర పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ, డీఎస్పీ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు న్యాయం చేస్తాం

ఇంటి సమస్యలు తక్షణం తీరుస్తాం
ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీదర్ బాబు హామీ

పెద్దపల్లి,డిసెంబర్25( సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టీయూసీ కార్మిక సంఘాన్ని గెలిపించాలని సింగరేణి కార్మికులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామన్నారు. సింగరేణి ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఆర్జీ 3 పరిధిలోని ఏఎల్‌పీ, ఓసీపీ 1, ఓసీపీ 2 బొగ్గు గనుల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ తరుపున మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నూతన అండర్ గ్రౌండ్ బొగ్గు గనులను ఏర్పాటు చేస్తామన్నారు. డిపెండెంట్ కార్మికులకు డబ్బులు ఖర్చు కాకుండా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ ఏర్పాటు చేస్తామని శ్రీధర్ బాబు ప్రకటించారు. కార్మికుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని మంత్రి

# ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో పడిపోయిన ఉష్ణోగ్రతలు

రాజధాని ప్రాంతాన్ని దట్టంగా కమ్మేసిన పొగమంచు
ఉత్తరాది ఎయిర్‌పోర్టుల్లో జీరోకు పడిపోయిన విజిబిలిటీ
న్యూఢిల్లీ,డిసెంబర్25 దేశరాజధాని ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపో యాయి. రాజధాని ప్రాంతంలో ఉష్ణోగ్రతలు 9.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని దట్టంగా పొగ కమ్మేసింది. దట్టమైన పొగ మంచు కారణంగా విజిబిలిటీ సరిగా లేక వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారత వాతావరణ విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజధాని లోని వివిధ ప్రాంతాల్లో విజిబిలిటీ 125 మీటర్లకు పడిపోయింది.ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లోని వివిధ ఎయిర్ పోర్టుల్లో కూడా విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయింది. ఢిల్లీలోని పాలెం విమానాశ్రయం, అమృత్‌సర్, ఆగ్రా, గ్వాలియర్, ప్రయాగ్‌రాజ్, జైసల్మేర్ విమానాశ్రయాల్లో విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయింది. ఢిల్లీ సఫ్దార్‌గంజ్‌లో 200 మీటర్లు, షిల్లాంగ్ విమానాశ్రయంలో 300 మీటర్లకు విజిబిలిటీ పడిపోయింది. దీంతో జాతీయ, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దట్టమైన పొగ మంచు కారణంగా పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇక మరికొన్ని విమానాలను దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీ చేరాల్సిన ఆరు విమానాలను సైతం దారి మళ్లించినట్లు వెల్లడించారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లాల్సిన విమానం, ముంబై నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన విమానం ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తిరిగి బెంగళూరుకు దారి మళ్లించారు. మరోవైపు దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్ర స్థాయికి పడిపోయింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ దాదాపు 400కి చేరుకుంది. కాగా, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0–100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని,ంఖిఎ 100–200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక 200–300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, 300–400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, 400–500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు. కాగా, ఈ మధ్య ఢిల్లీలో వాయు కాలుష్యం ఆందోళనకరంగా మారుతున్నది.

## సింగరేణిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రచారం

భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్25 సింగరేణి ప్రాంతంలో ఉన్న కార్మిక సోదరులందరూ ఐఎన్‌టియుసిని ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.కార్మికుల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ ఉందని, వారి గుండెల్లో ఇందిరమ్మ రాజ్యం ఉందని, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. సింగరేణిలో టీబీజీకేఎస్ మాయమాటలు చెప్పి రెండు పర్యాయాలు గెలిచిందని, బీఆర్ఎస్ పార్టీలో ఉండి మోసపోయి గోసపడి ఈరోజు విముక్తి అయ్యారన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం కృషి చేస్తానన్నారు. సోమవారం ఇల్లందు సింగరేణి జెకె ఓపెన్ కాస్ట్ కార్యాలయం వద్ద ఐఎన్టీయూసీ విజయాన్ని కాంక్షిస్తూ నిర్వహించిన పిట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కోరం కనకయ్యను అధిక మెజార్టీతో గెలిపించిన ఓటర్లకి అభినందనలు తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో 15 వేల మంది ఉద్యోగాల తగ్గింపు జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను చేపట్టే కార్యక్రమం ప్రారంభించిందని చెప్పారు.జేకేఓసి ఎక్స్‌టెన్షన్ చేస్తామని, కార్మికులకు రూ. 20 లక్షల వడ్డీలేని రుణాన్ని అమలు చేస్తామని, ఇన్‌కంటాక్స్ మినహాయింపు కార్యక్రమాన్ని మన ప్రభుత్వం తీసుకోబోతుందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో కారుణ్య నియామకాలు న్యాయంగా జరగలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కారుణ్య నియామకాల కోసం ఉద్యోగానికి రూ. నాలుగు లక్షలు చేతులు మారాయని, కారుణ్య నియామకాల కోసం ఖర్చు పెట్టకుండా ఇప్పించే బాధ్యత తనదని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రిస్మస్ సోదరులకు మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు.

## శంషాబాద్‌లో దట్టమైన పొగమంచు

హైదరాబాద్/విజయవాడ,డిసెంబర్25 హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో దట్టంగా పొగ అలముకుంది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. శంషాబాద్‌లో విమానాల ల్యాండింగ్‌కు సమస్య ఏర్పడింది. దట్టమైన పొగమంచుకారణంగా విజిబిలిటీ లేకపోవడంతో విమానాలను దారిమళ్లించారు. తక్కువ దూరంలోని వాహనాలు కనిపించని పరిస్థితి ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా విజిబిలిటీ సరిగా లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పొగ మంచు ప్రభావం విమానాల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం చూపింది. ఉదయం శంషాబాద్ లో పొగమంచు కారణంగా పలు విమానాలను అధికారులు దారి మళ్లించారు. శంషాబాద్‌కు రావాల్సిన ఐదు విమానాలను ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఉదయం శంషాబాద్‌లో ల్యాండ్ కావాల్సిన మూడు విమానాలను దారి మళ్లించారు. ఛత్తీస్‌గఢ్, గోవా, తిరువనంతపురం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి రావాల్సిన విమానాలను గన్నవరంలో అత్యవసరంగా ల్యాండ్ చేసినట్లు వివరించారు.

## శాంతి, సహనానికి ప్రతీక క్రిస్మస్

– ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి




సూర్యాపేట : శాంతి, సహనానికి క్రిస్మస్ ప్రతీక అని.. ఏసుక్రీస్తు మహెూన్నత క్షమా గుణసంపన్నుడని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కుడా క్షమించండి అంటూ వేడుకున్న దయార్ద్ర హృదయుడని.. అటువంటి మహనీయుల బోధనలు ఆచరనీయమని ఆయన పేర్కొన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పలు చర్చీలలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్త మానవాళి పట్ల ప్రేమ, నిస్సాహాయిల పట్ల జాలి, అవధులు లేని త్యాగం, సడలని ఓర్పు, శత్రువుల పట్ల కుడా క్షమాగుణం కలిగి ఉన్న కరుణామయుడు ఏసుక్రీస్తు అని ప్రశంసించారు. ఆయన బోధనలు, శాంతి సామరస్యాలను ఇనుమడింప చేస్తాయన్నారు.సర్వమతలా సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఈ వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్ ఎఫెక్ట్

తెలంగాణలో ఇలా.. కర్ణాటకలో అలా

భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి ఫ్రీ బస్ పథకానికి భారీ స్పందన వస్తోంది. బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.ఏ బస్సులో చూసిన 70శాతం వరకు మహిళలే కనిపిస్తున్నారు. పలు రూట్లలో బస్ సర్వీసులు సరిపోకపోవడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కొందరు మహిళలు దుర్వినియోగం చేస్తున్నారన్న వెల్లువెత్తుతున్నాయి. మహిళల సీట్లు నిండిపోవడంతో పురుషుల సీట్లలోనూకూర్చుంటున్నారన్నవాదనలు వినిపిస్తున్నాయి.

## సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

విజయవాడ నుంచి ప్రత్యేక సర్వీసులకు కసరత్తు

విజయవాడ,డిసెంబర్25 సంక్రాంతి పండుగకు రద్దీ దృష్ట్యా ఏపీఎస్ ఆర్టీసీ పలు ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. విజయవాడ నుంచి పలు ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తాయని ఆర్టీసీ అధికారులు తెలిపారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాలకు బస్సులను ఏర్పాటు చేశారు. జనవరి మొదటి వారం నుంచి 17 వరకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి. విజయవాడ నుంచి ఆయా ప్రాంతాలకు దాదాపు 500 వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయబోతున్నారు. విజయవాడ నుంచి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరానికి విజయవాడ– రాజమహేంద్రవరం మధ్య 600 వరకు బస్సులు ఏర్పాటు చేశారు. ఇతర ప్రాంతాలకు 120 బస్సులు నడుస్తాయని తెలిపారు. ఇక ప్రత్యేక బస్సుల్లో అదనపు ఛార్జీలు వసూలు చేసేది లేనిదీ తెలియాల్సి ఉంది. ప్రత్యేక బస్సుల్లో ముందస్తుగా టికెట్ రిజర్వేషన్ చేసుకునే అవకాశం కల్పించినట్టు చెప్పారు. ప్రయాణికులు ఏపీఎస్ఆర్టీసీ ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు కోరారు.

## కూనంనేనిని అడ్డుకున్న భద్రతా సిబ్బంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,డిసెంబర్25 కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. సింగరేణి హెడ్ కార్యాలయం వద్ద గుర్తింపు ఎన్నిక ప్రచారానికి ఎమ్మెల్యే కూనంఏని సాంబశివరావు వచ్చారు. అయితే అనుమతి లేదని సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ క్రమంలో కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది మధ్య వాగ్వాదం నెలకొని ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో ఏఐటీయూసీ అధ్వర్యంలో కార్మికులు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. కాగా కొత్తగూడెం హెడ్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సాంబశివరావును సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవటంపై యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేసింది. సెక్యూరిటీ చీఫ్, సిబ్బందిపై సింగరేణి డైరెక్టర్ పా సీరియస్ అయ్యారు.

## లోక్‌సభ ఎన్నికలపై బిజెపి నజర్

28న హైదరాబాద్‌కు అమిత్ షా రాక

న్యూఢిల్లీ,డిసెంబర్25 లోక్‌సభ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ దృష్టి సారించింది. మొననటి అసెంబ్లీలో 8 సీట్లు సాధించడంతో పాటు, ఓట్ల శాతం పెరగడంతో బిజెపిలో ఆత్మవిశ్వాసం కూడా పెరిగింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల్లో గతం కన్నా ఎక్కువ సీట్లు సాధించడంపై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఈనెల 28వ తేదీన కేంద్రమంత్రి అమిత్ షా తెలంగాణకు రానున్నారు. రంగారెడ్డి జిల్లా కొంగర్ కలాన్‌లో పార్లమెంట్ ఎన్నికలపై అమిత్ షా సమావేశం నిర్వహించనున్నారు. మండల అధ్యక్షుల నుంచి రాష్ట్ర అధ్యక్షుడు వరకు 1200 మందితో భేటీ కానున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేపట్టాల్సిన వ్యూహంపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. అదే రోజు అసెంబ్లీలో బీజేపీ శాసనసభ పక్ష నేతను నిర్ణయించనున్నారు.
తెలంగాణా రాష్ట్రంలో పన్నెండు పార్లమెంట్ సీట్లు గెలుపే లక్ష్యంగా బీజేపీ ప్రణాళికలు రూపొందిస్తోంది. గత లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే సీట్లు గెలిచింది. ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి సీనియర్లు కిషన్ రెడ్డి, డీకే అరుణ, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, జితేందర్ రెడ్డి, చాడా సురేష్ రెడ్డి, కొండా, బూర నర్సయ్య గౌడ్ తదితరులు సిద్ధమవుతున్నారు.

### కుక్కను తప్పించబోయి కారు బోల్తా: ఒకరు మృతి


రంగారెడ్డి,డిసెంబర్25 మైలర్‌దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్‌లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి కారు పల్టీలు కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న ఒకరు మృతి చెందగా.. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. కారు డ్రైవర్ సురక్షితంగా బయట పడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. శంషాబాద్ నుంచి డబిరిపురా వెళుండగా ప్రమాదం చోటు చేసుకుంది. కుక్కను తప్పించ బోయి కారు ప్రమాదానికి గురైంది. కేసు నమోదు చేసి మైలార్ దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## ఎపిలో జగన్ సర్కార్ కక్షపూరిత రాజకీయాలు

– టిడిపి ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్

అమరావతి,డిసెంబర్25 కక్షపూరిత రాజకీయాలతో జగన్ ప్రభుత్వం కాలం వెళ్లబుచ్చుతోందని తెలుగుదేశం పార్టీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ స్కీముల పేరుతో స్కాములకు పాల్పడుతోందని ఆరోపించారు. సోమవారం నాడు టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రంలో ప్రజాధనాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోంది. పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ ధనాన్ని వినియోగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం, జగన్ పాలనా వైఫల్యాలు అడుగడుగునా కనబడుతున్నాయి. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం వెనక్కి తీసుకెళ్తోంది. రాష్ట్రంలో విధ్వంసం సృష్టించడం తప్ప అభివృద్ధి శూన్యం. ప్రభుత్వం ప్రజాస్వామిక, ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోంది. ప్రభుత్వ లోపాలు ఎత్తిచూపితే, అవినీతిని ప్రశ్నిస్తే కక్షగట్టి కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు.

# కాలుజారిపడి వ్యక్తి మృతి



హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పెరుమాండ్లగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తూ జారిపడి వ్యక్తి మృతి చెందినట్లు సోమవారం ఐనవోలు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు పెరుమాండ్లగూడెం గ్రామాదనికి చెందిన దుప్పెల్లి భిక్షపతి (57) అనే వ్యక్తి కాలు జారీ క్రింద పడి గాయపడ్డారు. గమనించిన స్థానికులు చికిత్సా నిమిత్తం వరంగల్ ఏంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తన భార్య దుప్పెల్లి సుగుణమ్మ ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు వివరించారు.

# మేడారం జాతర విజయవంతం చేయాలి: మంత్రి సీతక్క



ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ ఎదురవకుండా తగు ఏర్పాట్లు చెయ్యడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి, పనులు వేగవంతం చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వారి వెంట ములుగు ఎస్పీ గౌస్ ఆలం ఐపీఎస్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ ఐఏఎస్, డిఎస్పీ రవీందర్, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప నగర సంకీర్తన

పాల్గొన్న మంత్రి కొండా



వరంగల్ భ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ పడమర కోటలో సోమవారం అయ్యప్ప నగర సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మురళీధర్ హాజరైనారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అయ్యప్ప స్వాములు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

– సందడిగా మారిన చర్చిలు




వరంగల్ భ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకల్లో భాగంగా చర్చిలు సందడిగా మారాయి. సోమవారం చర్చిలను విద్యుత్ దీపాలు, క్రిస్మస్ ట్రీలతో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఎక్లేసియ చర్చిలలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు జననం గూర్చి భక్తులకు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నిరుపేదలైన క్రైస్తవులను గుర్తించి బట్టలు పంపిణీ చేశారు. వేడుకల్లో భాగంగా ఏసుక్రీస్తు జననాన్ని వివరిస్తూ, పలువురు చిన్నారులు గీత నృత్యాలను ప్రదర్శించి క్రైస్తవులందరినీ అలరింపజేశారు. ఈ వేడుకల్లో క్రైస్తవ సంఘం సభ్యులు ఏలియా, అబ్రహం, కర్ణాకర్, భాస్కర్, అంబేద్కర్, మహిళా సంఘ పెద్దలు రజిత కుమార్, రజిత ఏలియా, కృష్ణవేణి దయాకర్, కొమరమ్మ, మానస కుమార్, రక్షణ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ముమ్మర తనిఖీలు

– భారీగా మత్తు పదార్థాల పట్టివేత



హైదరాబాద్,డిసెంబర్25: న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగరంలో పోలీసులు తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ తనిఖీల్లో పోలీసులు భారీగా మత్తుపదార్థాలను పట్టుకున్నారు. ఆల్ప్రాజోలం డ్రగ్ విక్రయాలు తెలంగాణలో జోరుగా పెరగడంతో పోలీసులు దీనిపై దృష్టి సారించారు. ఆల్ప్రాజోలం విక్రయాలపై పోలీసులు 66 కేసులు నమోదు చేశారు. ఆల్ప్రాజోలం డ్రగ్ ఒక్క గ్రాముని 10 వేలకు డ్రగ్స్ ముఠా అమ్ముతోంది. గడిచిన రెండేళ్లలో తెలంగాణలో 43 కేసులు టీఎస్ న్యాబ్ నమోదు చేసింది. 3.14 కోట్లు విలువైన ఆల్ప్రాజోలం సీజ్ చేసింది. పరమేశ్వర కెమికల్స్ ఎండీ కిరణ్ కుమార్, లింగయ్యగౌడ్ నుంచి 70 కేజీల మత్తు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ ముఠాలో గచ్చిబౌలికి చెందిన నరసింహ కీలక సూత్రధారిగా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీ నుంచి 34 కేజీల మత్తు పదార్థాలను నరసింహ హైదరాబాద్‌కి తీసుకొచ్చారు. ఢిల్లీ నుంచి మెట్రో కొరియర్ సర్వీస్‌లో మత్తు పదార్థాలు తరలిస్తున్నట్లు గుర్తించారు. వీటి కోసం హవాలా మార్గాన్ని నరసింహ ఎంచుకున్నాడు. కేజీ ఆల్ప్రా జోలాన్ని ఢిల్లీలో 2.4 లక్షలకు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో 3.5 లక్షలకి నరసింహ అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడు. ప్రతి నెల 40 కేజీలకు పైగా మత్తు పదార్థాలను నరసింహ అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు. నర్సింహగౌడ్‌తో పాటు అతని కుమారుడు రాజశేఖర్ గౌడ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మత్తు పదార్థాల ద్వారా వచ్చిన డబ్బుతో నరసింహం కుటుంబ సభ్యులు భారీగా ఆస్తులను కూడబెట్టారు. నర్సింహగౌడ్‌పై గతంలో పలు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయి. గత 25 ఏళ్లుగా డ్రగ్స్ ట్రాన్స్‌పోర్టులో నరసింహ గౌడ్ ఉన్నాడు. అలాగే ఆల్ప్రాజోలం డ్రగ్‌ను పలు ఫ్యాక్టరీలల్లో తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వీటిపై కూడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# నేటినుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

– ప్రభుత్వానికి తలనొపపిగా ఆందోళనలు

అమరావతి,డిసెంబర్25 ఏపీలో మంగళవారం నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మెకి పిలుపునిచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు ఏపీ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. తమకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆందోళన చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం హామీలను నెరవేర్చాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఓవైపు అంగన్వాడీలు 15 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఇప్పుడు కాంట్రాక్ట్, అవుట్‌సోర్స్ ఉద్యోగులు కూడా అదే బాట పట్టబోతున్నారు. మొత్తానికి ఈ వ్యవహారం ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారే అవకాశాలు ఉన్నాయి. ప్రతిపక్షనేతగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వీళ్లంతా రోడ్డు ఎక్కుతున్నారు. ఎన్నికల కోసం వైసీపీ సిద్ధమవుతున్న టైంలో రాష్ట్రంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు ఆ పార్టీని కలవర పెడుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఒక్కొక్కరుగా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు రోడ్లపైకి వస్తున్నారు. ఇప్పటికే 15 రోజులుగా సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలు తమ డిమాండ్ పూర్తిగా నెరవేర్చే వరకు తగ్గేదేలే అంటున్నారు. వీళ్లకు ఇప్పుడు మిగతా శాఖల కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కూడా జత కలవబోతున్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న టైంలో జగన్ మోహన్ రెడ్డి చేసిన పాదయాత్రలో వివిధ వర్గాలకు హామీలు ఇచ్చారు. వాటినే అమలు చేయాలనే డిమాండ్ తీవ్రమవుతోంది. అలా డిమాండ్ చేస్తూ రోడ్డు ఎక్కిన వారిలో ముందు వరసలో ఉన్నారు అంగన్వాడీ వారిని చూసి ఇప్పుడు సమగ్ర శిక్ష సిబ్బంది కూడా ఆందోళన బాటపడుతోంది. గతంలో ఎన్నడు లేనివిధంగా దాదాపు 15 రోజులుగా అంగన్‌వాడీలు చేస్తున్న ఆందోళన కారణంగా సెంటర్‌లు మూతపడ్డాయి. ఐదు రోజులుగా సమగ్ర శిక్ష సిబ్బంది కూడా సమ్మె చేస్తున్నారు. రేపటి (మంగళవారం) నుంచి మునిసిపల్ కార్మికులు కూడా అదే దారిలో వెళ్లనున్నారు. సమస్యల పరిష్కారం కోరుతు సమ్మె నోటీసు ఇచ్చారు. వీళ్లందరికీ తోడు గురువారం నుంచి వీఆర్‌ఏలు నిరసనలకు పిలుపునిచ్చారు. కొత్త ఏడాదిలో ఫీల్డ్ అసిస్టెంటులు చలో విజయవాడ అంటున్నారు. ఇలా ఒక్కొక్కరు రోడ్లపైకి వస్తుండటం వారికి ప్రతిపక్షాలు మద్దతు ఇవ్వడంతో అధికార పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఈ పరిస్థితి శాంతింప జేసేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం లేదు. ఆయా సంఘాలతో జరుపుతున్న చర్చల్లో పురోగతి కనిపించడం లేదు. సాధారణ డిమాండ్‌లకు ప్రభుత్వం ఓకే చెబుతున్నా... ఉద్యోగుల జీతాల పెంపునకు మాత్రం ప్రభుత్వం ముందుకు రావడం లేదు. అక్కడే చర్చలు విఫలమవుతున్నాయి. ఇప్పటికే సమ్మె బాటలో ఉన్న అంగన్‌వాడీలకు ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసినా స్పందన రావడం లేదు. దీనిపై ఉద్యోగులు మరింత గరం అవుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం మరింత జటిలం చేస్తోందని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉపాధ్యాయులు చలో విజయవాడ పిలుపునిస్తే ఉక్కుపాదంలో అణిచవేసింది ప్రభుత్వం. ఇప్పుడు అంగన్వాడీల ఆందోళనలను కూడా అదే మాదిరిగా చల్లార్చాలని ప్రయత్నించి విఫలమైంది. ఎన్నికలు దగ్గరపడుతున్న టైంలో వారిపై దుందుడుకు చర్యలు కూడా తీసుకోలేకపోతోంది.

# జగన్‌ను గెలపించి తప్పు చేశాం

కడప,డిసెంబర్25 జగన్‌ను గెలిపించి మనం తప్పు చేశామని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు . కడపలో నిర్వహించిన మాజీ మంత్రి వీరారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, ఇతర టీడీపీ నేతలు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. అయితే మేకపాటి మాత్రం సీఎం జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాత్రం జగన్ విషయంలో బాగా హర్ట్ అయ్యారు. టికెట్ ఇవ్వలేమని తనకు ముందే చెప్పేయడంతో ఆయన వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరారు. ఇప్పుడు సీఎం జగన్ పై ఘాటు వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచినా, తన గ్రాఫ్ బాగా లేదంటూ సీఎం జగన్ కించపరిచారని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి గుర్తు చేశారు. ఉదయగిరిలో తాను డబ్బులు వసూలు చేశానని జగన్ చెప్పారని, అసలు ఉదయగిరిలో ఏముందని సంపాదించడానికి? అని ప్రశ్నించారు. పార్టీ బలోపేతం కోసం ఎంతో శ్రమించానని, లేనిపోని అనుమానాలతో తనకు టికెట్ లేదని చెప్పారని, ఇప్పుడా టికెట్ ని అమ్మకానికి పెట్టారని ఆరోపించారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎటుచూసినా అభివృద్ధి అనేదే లేదని, జగన్ చుట్టూ ఉండేవారు, సలహాదారులు ఎవరికివారు దోచుకునేవాళ్లేనని మండిపడ్డారు. బటన్లు నొక్కడమే పనిగా పెట్టుకొని రాష్టాన్ని జగన్ నాశనం చేశారని విమర్శించారు. సీఎం జగన్ కి ధనదాహం తీవ్రమైందని విమర్శించారు ఎమ్మెల్యే మేకపాటి. రుషికొండలో భవనాలను సరదాగా కట్టుకున్నట్టుగా ఉందన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుణగణాలేవీ జగన్ కు రాలేదని విమర్శించారు. ఏపీలో అక్రమ కేసులు, అన్యాయాలను ఇక భరించలేమన్నారు. జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరని తేల్చి చెప్పారాయన. జగన్ లాంటి వారు రాష్టాన్ని పాలిస్తే ప్రజలు బాగుపడరని, మరింత అప్పుల్లో కూరుకుపోతారని చెప్పారు. ఏపీలో ఈసారి టీడీపీ ప్రభుత్వం రాకపోతే ప్రజలంతా గుండు కొట్టించుకోవాల్సిందేనన్నారు. ఏపీలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేల సీట్ల వ్యవహారం ఇప్పుడు హైలైట్ అవుతుంది కానీ.. ఆయన సీటివ్వలేను అని చాన్నాళ్ల క్రితమే ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి తేల్చి చెప్పారు.

# మానసిక, వికలాంగుల వసతి గృహంలో క్రిస్మస్ వేడుకలు

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ భ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మానసిక, వికలాంగుల వసతి గృహంలోని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వారికి స్వీట్స్ తినిపించి, వివిధ రకాల పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు. వారికి నెల రోజులకు సరిపడ నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, వసతి గృహం నిర్వాహకులు, యువకులు తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

– హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్




హనుమకొండ, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులతో సమావేశమైనారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ, తేదీ నుండి జనవరి 6వ, తేదీ వరకు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. హనుమకొండ జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు చేరువగా పాలనను అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా నిర్ణీత కాలవ్యవధిలో సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, పట్టణ ప్రాంతంలోని ప్రతీ మున్సిపల్ వార్డుల్లో సమర్థవంతంగా నిర్వహించే విధంగా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులతో కూడిన ప్రతి బృందం రోజుకు ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సభలు నిర్వహించాలన్నారు. సభలలో ప్రతీ వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. జనవరి 6వ, తేదీ నాటికి అన్ని గ్రామాలలో కార్యక్రమాన్ని పూర్తిచేసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా, విద్యుత్తు, వ్యవసాయ, తదితర శాఖలతో బృందాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో నిర్వహించే గ్రామ సభలలో ప్రజల నుండి వివిధ శాఖలతో కూడిన అధికార బృందాలు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను ప్రజలకు అందజేసి వాటిని నింపడానికి తగిన ఏర్పాటు చేయాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు పత్రాన్ని నింపుకొని, గ్రామ సభకు వచ్చే విధంగా చూడాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి ఒకరోజు ముందు ప్రతీ గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులో దండోరా వేసి ప్రచారం చేయించాలన్నారు. దరఖాస్తులను అందజేసేందుకు గ్రామ సభలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభల వద్ద మౌలిక వసతులను కల్పించాలన్నారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామాలు, పట్టణాల పరిధిలో నిర్వహించే గ్రామ సభలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డిపిఓ జగదీశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుప్పంఓల రైతులపై దాడి

– తీవ్రంగా ఖండించిన చంద్రబాబు

కుప్పం,డిసెంబర్2 చీకటిపల్లిలో రైతులపై దాడినితెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. సోమవారం నాడు టీడీపీ పార్టీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ...రోడ్డు విషయంలో తలెత్తిన వివాదంలో రైతులపై వైసీపీ నేతల దాడి చేశారని చెప్పారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతుల ఆరోగ్య పరిస్థితిపై పార్టీ నేతలని అడిగి తెలుసుకున్నారు. రైతులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఎమ్మెల్సీ కంచర్లకు చంద్రబాబు సూచించారు. దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

జర్నలిస్ట్ వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
RNI NO :Title-Code :-TELTEL02102

## పిచ్చికుక్కల దాడిలో మహిళకు గాయాలు ఆస్పత్రి తరలింపు



బెజ్జూర్,: పత్తి ఏరేందుకు చేసుకు వెళ్తున్న మహిళపై పిచ్చికుక్క దాడి చేసి తీవ్రంగాగాయపరిచింది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామానికి చెందిన సడమేక సుక్రుబాయి సోమవారం కోర్తేగూడ గ్రామ సమీపంలోని పత్తి చేనులో పత్తి ఏరడానికి వెళుతుండగా, ఒక్కసారిగా పిచ్చికుక్క దాడి చేసింది. చేతులపై కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. అటువైపు వెళుతున్న కొంతమంది కూలీలు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వైద్యం కోసం బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కాగజ్నగర్ పట్టణానికి తరలించారు.

## హైదరాబాదులో ఘోరం కుక్కల దాడిలో ఐదు నెలల చిన్నారి మృతి



హైదరాబాద్ షేక్పేట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుక్కల దాడిలో ఐదు నెలల పసికందు మృతిచెందింది. 17 రోజుల క్రితం బాలుడి(శరత్)ని గుడిసెలో పడుకోబెట్టి తల్లిదండ్రులు పనికి వెళ్లారు.

తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తీవ్ర గాయాలతో పడి ఉన్నాడు. దీంతో హుటాహుటిన హైదరాబాద్లోని నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. 17 రోజులుగా ఐసీయూలో మృత్యువుతో పోరాడిన చిన్నారి పరిస్థితి విషమించి ఇవాళ తుదిశ్వాస విడిచారు. షేక్పేట్లోని వినోభానగర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాలు పరిశీలించగా.. వీధికుక్కలు దాడి చేసినట్లు గుర్తించారు.

## పాము కాటుకు.. పసి పాప బలి

కర్నూలు(క్రిష్ణగిరి),: క్రిష్ణగిరి మండలం పెద్దొడ్డి గ్రామంలో బోయ రవి కూతురు చిన్నారి ఇంటిముందు ఆడుకుంటుండగా నాగుపాము కాటువేసింది. పాప అరుపులు విని అక్కడికి వెళ్లి రాయి తొలగించి చూడగా.. రెండు నాగు పాములు ఉన్నట్లు గుర్తించి.. వాటిని బంధువులు హతమార్చారు .చంపిన రెండు పాముల్లో ఒకటి నల్ల నాగుపాము. మరొకటి తెల్ల నాగుపాము. పాపని అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మరణించడం జరిగిందని సమాచారం. పాము కాటుతో పసిపాప మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వైద్యశాఖలో ముగిసిన విచారణ?...

**- అప్పట్లో పనిచేసిన ఉద్యోగులు,**
**-కొలువులు పొందిన వారిలో ఆందోళన**




ఒంగోలు, వైద్యారోగ్యశాఖలో ఉద్యోగ నియామకాల విషయంలో చోటుచేసు కున్న అవినీతి, అక్రమాలపై చేపట్టిన విచారణ ముగి సింది. నేడోరేపో కలెక్టర్కు నివేదిక అందనుంది. దీంతో అప్పట్లో పనిచేసిన ఉద్యోగులతోపాటు అక్రమ పద్ధతిలో కొలువులు పొందిన వారు ఆందోళన చెందుతున్నారు. వైద్యారోగ్యశాఖలో 2020లో స్టాఫ్నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర పోస్టులను భర్తీ చేశారు. అందుకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ నుంచి నియామ కాల వరకూ అనేక అక్రమాలు చోటుచే సుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై కలెక్టర్ దినేషకుమార్ సమగ్ర విచారణకు ఆదేశించారు. జడ్పీ సీఈవో జాలిరెడ్డి నేతృత్వంలో మరో ముగ్గురు అధికారులతో కమిటీని నియమించారు. వీరి పర్యవేక్షణలో జడ్పీ, విద్యాశాఖ కార్యాల యాల్లో పనిచేస్తున్న సుమారు ఎనిమిది మంది 40 రోజులపాటు విచారించారు. ఉద్యోగాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తు లతోపాటు మెరిట్ జాబితాలు, అర్హత సర్టిఫికెట్లను పరిశీలిం చారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా పలు పోస్టులను భర్తీ చేసినట్లు వారు ప్రాథమికంగా గుర్తించారు. అందుకు సంబంధించి ఉద్యోగాలు పొందిన వారిని కూడా విచారించారు. ధ్రువీకం ణపత్రాలు పరిశీలించి అనుమానం వచ్చిన వాటిని ఆయా కళాశాలలకు పంపించి అవి నిజమైనవా, నకిలీవా అని నిర్ధారించుకున్నారు. సర్టిఫికెట్ల పరిశీలన సమయంలోనే సుమారు పది మంది అభ్యర్థులు ఉద్యోగాలు పొందిన సమయంలో సమర్పించిన సర్టిఫికెట్లకు, ఒరిజనల్స్కు తేడా ఉన్నట్లు గుర్తించారు. కొన్ని సర్టిఫికెట్లు కలర్ జెరాక్స్లు పెట్టి అక్రమంగా ఉద్యోగాలు పొందినట్లు గుర్తించినట్లు సమా చారం. ఇలా పలు విభాగాలకు చెందిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలు జరిగాయని నిర్ధారణ అయినట్లు తెలిసింది. వీటన్నింటిపై విచారణాధికారి జాలిరెడ్డికి సమగ్ర నివేదిక సమర్పించినట్లు సమాచారం. దాన్ని ఆయన త్వరలోనే కలెక్టర్ దినేషకుమార్కు అందజేయ నున్నట్లు తెలిసింది. దీంతో అప్పట్లో పనిచేసిన ఉద్యోగులతోపాటు అక్రమంగా కొలువులు పొందిన వారిలో టెన్షన్ మొదలైంది. విచారణా దికారి నివేదిక ఇస్తే ఎవరిపై వేటు పడుతుందోనని వైద్యశాఖ ఉద్యోగులు కలవరపడుతున్నారు. ఉద్యోగాలు పొందిన వారు మాత్రం ఎటువంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.


# ఆమె చనిపోతూ ఐదుగురికి పునర్జన్మ

విశాఖపట్నం, పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు చూపిన ఔదార్యం ఆరుగురికి పునర్జన్మనిచ్చింది. బ్రెయిన్ డెడ్ అయిన మహిళ అవయవాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు ఆ కుటుంబ సభ్యులు. జీవన్రాన్ రాష్ట్ర కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా గవరపాలెం గ్రామానికి చెందిన వెలము పూర్ణకుమారి(53) తన కుమారుడుతో ద్విచక్రవాహనంపై ఈనెల 21న విశాఖ వస్తున్నారు. విశాఖ పోర్టు ఫ్లై ఓవర్ పై వారి ద్విచక్రవాహనం ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో కిందపడిన పూర్ణకుమారి తలకు తీవ్రగాయమై అధిక రక్తస్రావం జరిగింది. దీంతో ఆమెను రామ్నగర్లో కేర్ ఆస్పత్రిలో చేర్పించారు. విషయం తెలుసుకున్న మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని కేర్ ఆస్పత్రి వైద్యులను ఆదేశించారు. వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించి తలకు శస్త్రచికిత్స చేశారు. అయినప్పటికీ ఈనెల 23 రాత్రి బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. మంత్రి అమర్నాథ్ ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి అవయదానం కోసం ప్రోత్సహించగా అంగీకరించారు

జీవన్దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ రాంబాబుతో మాట్లాడి అవయదాన ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి సూచించారు. ఆమె గుండె, రెండు కిడ్నీలు, రెండు కార్నియాలు, లివర్ తొలగించి అవసరమైన వారి కోసం తరలించినట్లు డాక్టర్ రాంబాబు తెలిపారు. అవయదానం చేయడానికి ముందుకు వచ్చిన పూర్ణకుమారి కుటుంబ సభ్యులను డాక్టర్ రాంబాబు అభినందించారు. పూర్ణకుమారికి భర్త జగదీశ్వరరావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# 52 శాతం పెరిగిన కోవిడ్ కొత్త కేసులు

## డబ్ల్యుహెచ్ఓ వెల్లడి



న్యూఢిల్లీ, గత నెల రోజులుగా ప్రపంచవ్యాప్తంగా కొత్త కోవిడ్ కేసుల సంఖ్య 52 శాతం పెరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) వెల్లడించింది. 8,50,000కు పైగా కొత్త కేసులు నమోదయ్యాయని తెలిపింది. అయితే, గత 28 రోజుల కాలంతో పోలిస్తే, కొత్త మరణాల సంఖ్య 8శాతం తగ్గింది. 3వేల మంది ఈ కాలంలో మరణించారని డబ్ల్యుహెచ్ఓ తన తాజా ప్రకటనలో తెలిపింది. కోవిడ్ మొదటిసారి తలెత్తినప్పటి నుండి తాజాగా డిసెంబరు 17 వరకు 77.2 కోట్ల మందికి కోవిడ్ వచ్చింది. దాదాపు 7 కోట్ల మరణాలు సంభవించాయి. 118000 మంది ఆస్పత్రి పాలయ్యారని, 1600కి పైగా ఐసియులు ఏర్పాటు చేశారని డబ్ల్యుహెచ్ఓ పేర్కొంది. అంటే ప్రపంచవ్యాప్తంగా వరుసగా 23, 51 శాతం కేసులు పెరిగాయని తెలిపింది. అయితే ప్రస్తుతం వేస్తున్న వ్యాక్సిన్లు అన్ని రకాల తీవ్ర వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తున్నాయని ఆ ప్రకటన తెలిపింది.

కోవిడ్ వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు మాత్రమే కాకుండా ఫ్లూ, ఆర్ఎస్వి, పిల్లల్లో చిన్నతనంలో వచ్చే న్యుమోనియా వంటి వ్యాధులు బాగా పెరుగుతున్నాయని తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో వున్న సాధనాలను ఉపయోగించి ఇన్ఫెక్షన్లు, తీవ్ర వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని డబ్ల్యుహెచ్ఓ ఆదేశించింది.

# గుండె పోటుతో విద్యార్థి మృతి




జైపూర్, జైపూర్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. 9వ తరగతి చదువుతున్న 14 ఏళ్ల విద్యార్థి గుండె పోటుతో చనిపోయాడు. ఈ ఘటన ఖర్ధానిలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగింది. చనిపోయిన విద్యార్థిని యోగేష్ సింగ్గా గుర్తించారు. డిసెంబర్ 19న ఉదయం 8:30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. రోజువారి మాదిరిగానే పాఠశాలకు వచ్చిన విద్యార్థి క్లాస్ రూంలోకి అడుగుపెట్టే సమయంలో తమ టీచర్పై కుప్పకూలి పడిపోయాడు. దీంతో చికిత్స నిమిత్తం వెంటనే ఆసుపత్రికి తరలించారు. కానీ ఫలితం లేకపోయింది. కర్ధాని పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారి మాదిరిగానే విద్యార్థి అన్నయ్య అతిడిని పాఠశాలలో దించాడు. అతను తన తరగతి గదికి వెళ్తున్నాడు. అప్పటికే సగం మంది విద్యార్థులు వచ్చారు. మిగతా విద్యార్థులు వస్తున్నారు. తరగతి గది ముందు టీచర్ నిలబడి ఉన్నాడు. క్లాస్ రూం వద్దకు చేరుకున్న విద్యార్థి ఉపాధ్యాయుడి మీద పడిపోయాడు. దీంతో అతడిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని రక్షించడానికి వైద్యులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. విద్యార్థి మరణానికి గుండె పోటు కారణంగా వైద్యులు తేల్చారు. విషయం గురించి తెలియడంతో వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ మృతిపై కుటుంబసభ్యులు ఇప్పటివరకు ఎటువంటి అనుమానం వ్యక్తం చేయలేదు. పోస్ట్మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

## తలసేమియా బాధితులకు హెచ్ఎల్ఏ పరీక్ష




నెల్లూరు,: రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన తలసేమియా బాధిత చిన్నారులకు నెల్లూరు రెడ్క్రాస్లో శనివారం హెచ్ఎల్ఏ పరీక్ష నిర్వహిం చారు. వైద్యు లు, పారామెడికల్ సిబ్బంది వారికి ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ఎమె ల్సీ, రెడ్క్రాస్ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర్రెడ్డి వైద్య పరీక్షలను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన 300 మంది చిన్నారులకు రెడ్క్రాస్లో హెచ్ఎల్ఏ టైపింగ్ పరీక్ష చేస్తున్నామన్నారు. ఈ పరీక్షలో ఎంపికయిన చిన్నారులకు అన్ని విధాలా వైద్య చికిత్సలు అందిస్తామని చెప్పారు. అర్హులయిన తలసేమియా చిన్నారులకు బోన్మ్యారో మార్పిడి శస్త్రచికిత్స చేయిస్తామ న్నారు. ఈ శస్త్రచికిత్సకు రూ. 35 లక్షలు ఖర్చు అవుతుందని, దాతల సహకారంతో చేస్తామన్నారు. ఇప్పటికే ఆరుగురికి ఈ శస్త్రచికిత్స అందించామని తెలిపారు. తలసీమియా విభాగం కన్వీనర్ డాక్టర్ సీత మాట్లాడుతూ రూ. 10వేలు ఖర్చయ్యే హెచ్ఎల్ఏ పరీక్షను బెంగళూరు సంకల్ప ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్క్రాస్ కమిటీ సభ్యులు డాకారపు రవిప్రకాష్,
దాసరి రాజేంద్రప్రసాద్, ప్రసాద్రెడ్డి, జనార్దన్ రాజు, శ్రీహరిరెడ్డి, ప్రసన్నా జనేయులు, డాక్టర్ హరిత, భాస్కర్రెడ్డి, లోకేష్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మరో 656 కరోనా కేసులు




న్యూఢిల్లీ, కొత్త వేరియంట్ జేఎన్.1పై భయాలు నెలకొన్న వేళ దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఒక్కరోజులో 656 కేసులు నమోదయ్యాయి. కేరళలో కరోనాతో ఒకరు మరణించారు. దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 3,742కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య శాఖ ఆదివారం తెలిపింది. ఇందులో దాదాపు 3 వేల కేసులు కేరళలోనే ఉన్నాయి. కాగా, జేఎన్.1 వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతున్నప్పటికీ దాని వల్ల తీవ్రమైన ఇన్ఫెక్షన్ల ముప్పు కానీ ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం కానీ లేదని డేటాను బట్టి తెలుస్తోందని ఎయిమ్స్ మాజీ డైరెక్టర్, సీనియర్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రణదీప్ గులేరియా పేర్కొన్నారు. జేఎన్.1 కోసం అదనపు డోస్ వ్యాక్సిన్ అవసరం లేదని సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్షియం చీఫ్ డాక్టర్ ఎన్కే అరోరా తెలిపారు. ముఖ్యంగా 60 ఏళ్లు ఆపై వయసు వారితో పాటు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స తీసుకుంటున్నవారు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

# బందీగా వస్తోన్న ఆదిత్య ఓం




సింగిల్ క్యారెక్టర్‌తో సినిమాను నడిపించడం అంటే మామూలు విషయం కాదు. ఇలాంటి ప్రయోగమే టాలీవుడ్ హీరో ఆదిత్య ఓం చేయబోతున్నారు. 'లాహిరి లాహిరి లాహిరిలో' సినిమాతో నటుడిగా మంచి గుర్తింపు పొందిన ఆదిత్య ఓం.. ఆ తర్వాత డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ వస్తున్నారు. ఈసారి ఆదిత్య ఓం 'బందీ' అంటూ సరికొత్త కాన్సెప్ట్‌తో అందరినీ ఆకట్టుకునేందుకు రాబోతున్నారు. గల్లీ సినిమా బ్యానర్‌పై ఈ మూవీని వెంకటేశ్వరరావు దగ్గు, తిరుమల రఘు నిర్మిస్తుండగా.. తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో సినిమా కాన్సెప్ట్ గురించి చెప్పారు. ఒక సగటు మనిషి కోరుకునేవి ఎలా ఉంటాయో చూపించారు. ఏ మన్గి÷నా ఆహారం, నీరు, డబ్బు, స్వాతంత్య్రం కోరుకుంటారు. స్వేచ్ఛగా విహరించాలని అనుకుంటాడు. అలాంటి వ్యక్తి జీవితంలో ఏర్పడిన ఘట్టాలనే బంధీగా రూపొందించారు. ఇక ఈ ట్రైలర్‌లో అన్ని రకాల ఎమోషన్స్‌ను ఆదిత్య ఓం చూపించారు. చివరకు నగ్నంగా కనిపించే షాట్ మాత్రం అందరినీ ఆశ్చర్యపరచడం ఖాయం. అందుకే ఈ ట్రైలర్ ప్రస్తుతం వైరల్‌గా మారి టాప్‌లో ట్రెండ్ అవుతోంది. విశేషం ఏమిటంటే.. ఈ ట్రైలర్‌లో ఒక్క డైలాగ్ కూడా లేకపోవడం. ఈ చిత్రానికి వీరల్, లవన్, సుదేష్ సావంత్ సంగీతాన్ని అందించగా.. మధుసూధన్ కోట సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరించారు. దేశంలోని పలు అటవీ ప్రాంతాల్లో ఈ మూవీని షూట్ చేసినట్లుగానూ.. ఇందులో ఆదిత్య ఓం ఎలాంటి డూప్ లేకుండా అన్ని రకాల స్టంట్స్ చేసినట్లుగా మేకర్స్ చెప్పుకొచ్చారు. మూడేళ్లు కష్టపడి ఏడాదిలో ఉండే అన్ని రుతువుల్ని కవర్ చేస్తూ ఈ మూవీని షూట్ చేసినట్లుగా వారు పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణ మీద తీసిన ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తామని తెలిపారు.



# మళ్లీ బిజీ అవుతున్న నిత్యామీనన్

ఆ మధ్య కాస్త నిదానించిన నిత్యామీనన్ గత ఏడాది 'తిరు' సినిమాతో మళ్లీ జూలు విదిల్చింది. అటు తమిళంలో, ఇటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. దాదాపు తన కెరీర్ ముగిసిందని అందరూ అనుకుంటున్న సమయంలో వచ్చిన 'తిరు' నిత్యామీనన్‌కి మళ్లీ పెద్ద బ్రేక్‌గా నిలిచిందని చెప్పక తప్పదు. ఆ తర్వాత 'కుమారి శ్రీమతి' వెబ్‌సిరీస్ కూడా తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ప్రస్తుతం తమిళంలో జయం రవి హీరోగా తను నటిస్తున్న చిత్రం 'కాదలిక్క నేరమిల్లై'. 60ఏళ్ల క్రితం ఇదే పేరుతో తమిళంలో ఓ చిత్రం రూపొందింది. ఆ సినిమా ఇప్పటికీ అక్కడ క్లాసిక్. ఆ పేరుతో ఇప్పుడు సినిమా చేయడం అంటే నిజంగా సాహసమే. ఉదయ్‌నిధి స్టాలిన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆయన భార్య కిరుతిగ ఉదయ్‌నిధి దర్శకురాలు. ఈ సినిమా గురించి నిత్యామీనన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'మణిరత్నం 'ఓకే కణ్మని' తర్వాత నేను చేస్తున్న పూర్తిస్థాయి ప్రేమకథ ఇది. ఇందులో పాత్ర చాలా భిన్నంగా ఉంటుంది. కురితిగ అద్భుతమైన దర్శకురాలు. తను నా పాత్రను తీర్చిదిద్దిన తీరు అద్భుతం. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేశాం. బహుశా సమ్మర్‌లో విడుదల ఉండొచ్చు. నేను మాత్రం ప్రేక్షకుల మధ్యలో కూర్చొని ఈ సినిమా చూస్తా' అని చెప్పుకొచ్చింది నిత్యామీనన్



# సలార్ లైన్ వినగానే... మెరుపులా అనిపించింది

**చిత్రం ఒప్పుకోవడంపై ప్రభాస్**

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'సలార్' సక్సెస్‌ని ఆస్వాదిస్తున్నారు. గత రెండు చిత్రాలు నిరుత్సాహపరచడంతో ఈ సినిమా విజయాన్ని, అన్ని రకాలుగా ఎంజాయ్ చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గత వారం ప్రేక్షకుల ముందుకొచ్చి సక్సెస్‌బాటలో కొనసాగుతోంది. ఈ చిత్రం ఆయన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ చిత్రాల జాబితాలో చేరింది. తాజాగా ప్రభాస్ ఓ హాలీవుడ్ మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రం అంగీకరించడం వెనకున్న ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. సలార్ లైన్ వినగానే ఒక మెరుపులా అనిపించింది. కథ, దర్శకుడు నెరేట్ చేసిన తీరు ఎంతో నచ్చింది. అందుకే విన్న వెంటనే అంగీకరించా. ఇన్నేళ్ల నా జర్నీలో ఇదొక భిన్నమైన పాత్ర. ఛాలెంజ్‌తో కూడుకున్నది. 'బాహుబలి' నా కెరీర్‌కు ఒక బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేసింది. ఆ తర్వాత ఎంచుకున్న సినిమాలన్నీ కొత్తదనం ఉండేలా చూసుకున్నా. అందులో భాగంగానే 'సలార్'ను అంగీకరించా. నేటి ప్రేక్షకులు వైవిధ్యమైన కంటెంట్‌ను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం ప్రపంచమంతా భారతీయ చిత్రాల గురించే చర్చించుకుంటోంది. టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని కాకుండా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అని గుర్తిస్తున్నారు. రాజమౌళి, ప్రశాంత్‌నీల్ వంటి దర్శకులతో పనిచేయడం అద్భుతమైన అనుభూతి. సలార్ పార్ట్ 1 చివరిలోనే రెండో భాగం ఉంటుందని స్పష్టం చేశాం. మొదటి పార్ట్‌తో పోలిస్తే రెండో పార్ట్ మరింత అద్భుతంగా ఉంటుంది. అంచనాలకు మించి ఉంటుందని ప్రభాస్ చెప్పారు. సినిమా టీమ్ ఊహించినట్లుగా అంచనాలను అందుకుందీ చిత్రం. వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ', సందీప్‌రెడ్డి వంగా తో 'స్పిరిట్'లో నటిస్తున్నారు.

# సలార్ మేకింగ్ వీడియో విడుదల



టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'సలార్'బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో దూసుకుపోతోంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ నటన మూవీకే హైలైట్ అని అభిమానులు చెబుతున్నారు. శ్రుతిహాసన్ కథానాయికగా నటించింది. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకురాగా.. బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చింది. ఇదిలా ఉంటే.. తాజాగా 'సలార్ మేకింగ్ వీడియోను చిత్రబృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. 'మేకింగ్ వీడియో ఆఫ్ సలార్ సీజ్‌ఫైర్' పేరిట ఈ వీడియో విడుదల చేయగా.. 'సీజ్‌ఫైర్'ను తీర్చిదిద్దడంలో టీమ్ చేసిన హార్డ్ వర్క్ కనిపిస్తుంది. ఇక సినిమాలో హైలైట్‌గా నిలిచిన పలు సన్నివేశాలను ఈ వీడియోలో చూడవచ్చు. మరోవైపు ప్రభాస్ స్టైలిష్‌గా ఇదివరకెన్నడూ కనిపించని మాస్ లుక్‌లో పక్కా ఎంటర్‌టైన్ మెంట్ అందించినట్లు తెలుస్తుంది.

# సితారతో మహేశ్‌బాబు చిత్రం...

## లైక్ కొట్టిన అర్జున్





తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ప్రతి అగ్రనటుడికి సామజిక మాధ్య మాల్లో విపరీతమైన ఫాలోయింగ్ ఉండటమే కాకుండా, వాళ్ళు పెట్టిన పోస్టులు వార్తలుగా కూడా అవుతూ ఉంటాయి. అలాగే తెలుగులో నటులకు వున్నన్ని అభిమాన సంఘాలు, అభిమానులు వేరే భాషా నటులకి లేవు. నటులకు లేకున్నా అభిమానులకు మాత్రం విభేదాలు ఉంటాయి. పక్కహీరోతో పోల్చి విమర్శలు చేస్తుంటారు. కలెక్షన్స్, రికార్డుల వలెనే ఈ అగ్ర నటుల మధ్య అంతరాలు వస్తూ ఉంటాయి అని అభిమానులు అనుకుంటూ వుంటారు. కానీ నిజానికి ఈ నటుల మధ్య ఎటువంటి విభేదాలు వుండవు. ప్రొఫెషనల్ గా వాళ్ళ మధ్య పోటీ ఉండొచ్చు ఏమో గానీ, నటులుగా వాళ్ళందరూ ఒకటే. ఇంతకు ముందు చాలామంది అదే విషయాన్నీ వేదికలమీద కూడా చెప్పారు, కానీ సామజిక మాధ్యమాల్లో మాత్రం అభిమానులు ఇతర నటుల్ని దూషించడం లాంటివి చేస్తూ వుంటారు. అయితే మా మధ్య అలాంటివి లేవని అల్లు అర్జున్ ద్వారా మరోమారు నిరూపించారు. మహేష్ బాబు తన కుమార్తె సితార పాపతో వున్న ఫోటో ఒకటి తన ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. ఆ పోస్టుకి అల్లు అర్జున్ లైక్ కొట్టారు, ఇప్పుడు ఇది వైరల్ అవుతోంది. అల్లు అర్జున్, మహేష్ బాబు పెట్టిన ఫోటోకి లైక్ కొట్టారు అని సామజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వస్తోంది. అల్లు అర్జున్ తో పాటు, సమంత, శృతి హాసన్, అడివి శేష్ ఇంకా చాలామంది ఈ ఫోటో కి లైక్ కొట్టారు. అయితే ఇలా ఒక స్టార్ పెట్టిన పోస్టుకి ఇంకో స్టార్ లైక్ కొట్టడం కూడా వైరల్ అవటం, అభిమానులని అలరించటం సంతోషమే కదా!